సోమవారం। తెలంగాణ
3 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు..



**పాలేరు ఆగస్టు 02( నినాదం):**ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు మండలం లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. సోషల్ మీడియా వేదికగా స్నేహితులకు పలు సందేశాలను పంపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో స్నేహితులు సంబురాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కోరట్లగూడెం లో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ షిఫ్ డే ని నిర్వహించారు. స్నేహితులకు ఫ్రెండ్స్ షిఫ్ బ్యాండ్ కట్టి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు షేక్ సైదా, షేక్ మహబూబ్, పాషా,లాల్పాషా, రావూరి సాయి, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్,గుండా అజిత్,షేక్ రాహుల్, మీసాల తేజ,మార్తి భరత్,షేక్ రహీం, బాషా,షేక్ షిలార్, గుండా కోటి, కందికొండ రవితేజ, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని ప్రజలకు వివిధ శాఖల అధికారులు వాట్సాప్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

## శాంతి యాగాల ద్వారా మనశ్శాంతితో పాటు కష్టాలు తొలగుతాయి

91వ విశ్వశాంతి యాగానికి

2,50 లక్షల వేల విరాళం అందజేసిన సంజు కుమార్ యాదవ్



**కల్వకుర్తి ఆగస్టు 2 (నినాదం):**కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న 91వ శ్రీకృష్ణ కాలచక్ర విశ్వశాంతి మహా యాగం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ మనీలా సంజీవ్ యాదవ్ యాగ స్వామీజీ కి 2,50,000 లక్షల యాభై వేల రూపాయల విరాళాన్ని ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు కి అందజేసి తన ఆధ్యాత్మిక సేవాభావాన్ని వారు మాట్లాడుతూ, ప్రపంచ శాంతి, ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్రాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.యాగ నిర్వాహకులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో, నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు భక్తులు యాగ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో బిఎస్పీ జెండా ఎగరవేస్తాం

-యు.రమేష్ బాబు,కాశీనాథ్




**కొడంగల్, ఆగస్టు 02(నినాదం):**రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ లో బిఎస్పీ జెండా ఎగరవేస్తామని ఆపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ యు.రమేష్ బాబు,కాశీనాథ్ లు అన్నారు. మండలంలోని అన్నారం గ్రామంలో శనివారం రాత్రి గ్రామ కమిటీ నూతనంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, బిఎస్పీ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజలు ఏకమై అధికారం సాధించుకుందామని పిలుపునిచ్చారు.

**నూతన గ్రామకమిటి ఎన్నిక**

అన్నారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గా బైండ్ల శేఖర్, ఉపాధ్యక్షుడు గా నడిమింటి వెంకట్, గువ్వ పాండు, ప్రధాన కార్యదర్శి గా మండి నరేష్, సహాయ కార్యదర్శి లుగా శ్రీనివాస్, కోడిగంటి చంద్రప్ప, కోశాధికారిగా నడిమింటి నారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పలువురు బిఎస్పీ పార్టీ లో చేరారు. బిఎస్పీ పార్టీ లో చేరిన వారికి రమేష్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్, అసెంబ్లీ కోశాధికారి అరుణ్ కుమార్,అన్నారం సాయిలు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వాహనాలే శరణ్యం: గంప వెంకటేష్ గుప్తా



**ఆమనగల్లు, ఆగస్టు 02(నినాదం):**ప్రస్తుత సమాజంలో విపరీతమైన పొగ కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని అధిగమించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఆదివారం కడ్తాల్ మండలం అయ్య సాగర క్షేత్ర సమీపంలో ఏర్పాటు చేసిన రేంజర్ ఇవి ఫాస్ట్ చార్జింగ్ పాయింట్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బ్యాటరీ వాహనాలను కొనుగోలు చేసి ఇంధనాన్ని ఆదా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి డైరెక్టర్ మంగళపల్లి నరసింహ, , అమృతం పాండు, జగన్ నాయక్, తులసి రామ్ నాయక్, నరేందర్, శాంతి లాల్ తదితరులు పాల్గొన్నారు.



# దమ్మపేట ప్రగతికి రూ. 1.10 కోట్లు

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ


ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఎస్కే దస్తగీర్ మాతృమూర్తిని పరామర్శ...

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

ప్రణాళికాబద్ధంగా నిధులు వ్యయం..

దమ్మపేటను మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దుతాం..





**దమ్మపేట, ఆగస్టు 2(నినాదం):**గ్రామీణ ప్రాంతాల సమగ్ర రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్పష్టం చేశారు. ఆదివారం దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఆయన విస్తృతంగా పర్యటించారు. 'హలో శుభోదయం' కార్యక్రమంలో భాగంగా రూ. 1.10 కోట్ల (కోటి పది లక్షల రూపాయల) భారీ వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఆధునిక కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ... గ్రామాల ప్రగతి కోసం ప్రభుత్వం కేటాయించే నిధులను రూపాయి కూడా వృథా కాకుండా, పూర్తి ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తున్నట్లు వివరించారు. దమ్మపేట గ్రామ పంచాయతీని నియోజకవర్గంలోనే ఒక ఆదర్శవంతమైన మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఏ ప్రాంతానికి ఎలాంటి అవసరాలు ఉన్నాయో ముందే గుర్తించి, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసి నిధులను వ్యయం చేస్తున్నామని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో రాజీ పడేదే లేదని అధికారులను ఆదేశించారు.

**ప్రజల ముంగిటకే పాలన – హామీల అమలు**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తాము కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. దమ్మపేట పరిధిలోని అంతర్గత రహదారుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గాను వివిధ వీధుల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే, ప్రజలందరికీ సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడేలా అన్ని వసతులతో కూడిన నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.

**ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ దస్తగీర్ మాతృమూర్తిని పరామర్శ**

దమ్మపేట పర్యటనలో భాగంగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఎస్కే. దస్తగీర్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, నేరుగా వారి నివాసానికెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం తీసుకుంటున్న జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, ఆరోగ్య విషయంలో ఎలాంటి అవసరమున్నా తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పర్వతనేని వర ప్రసాద్ రావు మాతృమూర్తి పర్వతనేని భూషణమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వర ప్రసాద్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన గాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉపసర్పంచ్ అంగోతు శ్రీను, సీనియర్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 10న దేశ వ్యాప్తంగా జరిగే జైల్ భరోను జయప్రదం చేయాలి

కార్మిక శ్రామిక వర్గ సమస్యలు పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం విఫలం

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ కార్మికులకు నష్టం కలిగించే వీబిజీ రామ్ జీ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరపు కనకయ్య డిమాండ్



**ములకలపల్లి, ఆగస్టు 02( నినాదం ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి కేంద్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల పొట్టను కొట్టి బడా కార్పొరేట్ దారులకు దోచి పెడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నవరపు కనకయ్య విమర్శించారు. ఆదివారం మండల కేంద్రములోని ప్రజా సంఘాల కార్యాలయం లో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండల సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 10న దేశ వ్యాప్తంగా జరిగే జైలు భరో కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రైతాంగ సమస్యలు పరిష్కరించాలని పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని రైతులు రోడ్లు ఎక్కితే రైతుల పై అన్యాయం అక్రమ కేసులు బనాయించి రైతు ఉద్యమాలను అణిచి వేస్తుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీజీల్, పెట్రోల్, వంట గ్యాస్ సిలిండర్ల, నిత్యా అవసర సరుకుల ధరలు పెంచి సామాన్య ప్రజానికం పై అధిక భారం మోపుతుందని ఈ పెరిగిన ధరలకు సామాన్య ప్రజలకు పెను భారంగా మారిందని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ చట్టాలను తీసుకొచ్చి కార్మికుల మెడకు ఉరితాడు లా మారాయని 8 గంటల పనిని రద్దు చేసి ఆ స్థానంలో 12 గంటల పని విధానం తీసుకొచ్చి ఈ నాలుగు లేబర్ కోడ్ లను రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చి అమలు చేసేందుకు కుట్ర జరుగుతోందని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానం వి బి జీ రామ్ జీ చట్టాన్ని తీసుకొచ్చి ఉపాధి హామీ కార్మికుల పొట్టను కొడుతుందని ఉపాధి హామీ పథకం తొలగించేందుకే వి బి జీ రామ్ జీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. వి బి జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులకు 200 వందల రోజుల పని పెంచి రోజు కూలీ 600 రూపాయలు పని ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు, ప్రజా ఉద్యమాల్లో కార్మికులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి ముదిగొండ రాంబాబు, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాలోతు రావూజ,గౌరీ నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, గోపగాని లక్ష్మీ నరసయ్య,పాయం అమల, భూక్యా శ్రీదేవి,భూక్యా సామిని,క్రాంతి, గద్దం వెంకటేశ్వర్లు,వినోద్, సూజత, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో జనసేన 'జన జాతర'..

# భారీ బైక్ ర్యాలీతో మార్మోగిన నియోజకవర్గం!

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నడుం బిగించాలి

దమ్మపేటలో నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం సక్సెస్..

ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి జిల్లా నేత గడల శ్రీనివాసరావు

ఎస్కే రహీం ఆధ్వర్యంలో తరలివచ్చిన జనసైనికులు..





**దమ్మపేట, ఆగస్టు 2(నినాదం):**మండల కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్ వేదికగా జనసేన పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పార్టీ మండల అధ్యక్షుడు ఎస్కే రహీం నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశానికి నియోజకవర్గ నలుమూలల నుంచి వందలాది మంది జనసైనికులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మండల కేంద్రంలో జనసేన జెండాలు చేతబూని, వందలాది మోటార్ సైకిళ్లతో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా సాగింది. 'జై జనసేన', 'పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో దమ్మపేట పురవీధులు మార్మోగాయి. యువత అత్యంత ఉత్సాహంతో ఈ ర్యాలీలో పాల్గొని పార్టీ బలాన్ని నిరూపించారు. అనంతరం కార్యకర్తలంతా భారీ ప్రదర్శనగా వినాయక ఫంక్షన్ హాల్ లోని సభా ప్రాంగణానికి చేరుకున్నారు. దీంతో ఫంక్షన్ హాల్ ప్రాంగణం అంతా జనసేన జెండాలతో, కార్య కర్తల నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ముఖ్య నాయకులు గడల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం: గడల శ్రీనివాసరావు**

సమావేశంలో జిల్లా నాయకులు గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో జనసేన పార్టీని నియోజకవర్గంలో ఒక బలమైన శక్తిగా ఎదిగించేందుకు ప్రతీ ఒక్కరూ శ్రమించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి కమిటీలను బలోపేతం చేయాలని, ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. జనసేన అధినేత ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ప్రజా సమస్యలపై జనసేన ఎల్లప్పుడూ రాజీలేని పోరాటం చేస్తుందని, స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**అందరి సహకారంతో ముందుకు: ఎస్కే రహీమ్**

ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, మండల అధ్యక్షుడు ఎస్కే రహీం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్త అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఆత్మీయ సమ్మేళనాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు నియోజకవర్గ జనసైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును ప్రతీ గ్రామానికి తీసుకెళ్తామని, ప్రజాపక్షాన నిలబడి మరిన్ని సేవా కార్యక్రమాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని వివరించారు. భారీగా తరలివచ్చిన శ్రేణులుఈ ఆత్మీయ సమ్మేళనంలో మండల, నియోజకవర్గ స్థాయికి చెందిన పలువురు ముఖ్య నాయకులు ప్రసంగించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి యువత, మహిళలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేశారు.



## శ్రీరాముడి సేవలో ముద్దసాని కుటుంబం..

రూ.3.36 లక్షల విలువైన గ్రానైట్, గర్భగుడి టైల్స్ విరాళం



**భిక్కనూరు, ఆగస్టు 2 (నినాదం):**భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీరామ మందిరానికి ప్రముఖ వ్యాపారవేత్త, రామేశ్వర్‌పల్లి వాస్తవ్యులు ముద్దసాని రాజు–మాలతి దంపతులు, వారి కుమార్తె వర్షిత, కుమారుడు రోహన్ కలిసి రూ. 3.36 లక్షల విలువైన గ్రానైట్‌తో పాటు గర్భగుడికి అవసరమైన టైల్స్‌ను విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణంలో తమ వంతు సహకారం అందించిన వారి దాతృత్వాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా దాతల కుటుంబ సభ్యులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్రీరామునిపై భక్తితో ఆలయ నిర్మాణానికి ఉదారంగా విరాళం అందించిన ముద్దసాని కుటుంబాన్ని అభినందించారు. ఇలాంటి దాతల సహకారంతోనే ఆలయ నిర్మాణ పనులు వేగంగా పూర్తవుతాయని పేర్కొన్నారు. శ్రీరాముని ఆశీస్సులు ముద్దసాని కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంకం రాజు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్య బలోపేతమే లక్ష్యం: మహిపాల్‌రెడ్డిలి




**చేవెళ్ల ఆగస్టు 02 నినాదం):**ఉపాధ్యాయ సంఘాలు ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలోని సాయి చైతన్య హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన యూనియన్ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తేనే ఉన్నత విద్య పటిష్టమై, విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు దుగ్గి గణేష్, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిందని పేర్కొన్నారు. రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టి పాఠశాలలు మూతపడే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఓ నంబర్ 25ను సవరించాలని డిమాండ్ చేశారు. 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించి, ఈ అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని మహిపాల్‌రెడ్డి కోరారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ డీఏలు, పీఆర్సీని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకుల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, రంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షులుగా దేవసాని సాంబయ్య ఎన్నిక



**కమలాపూర్, ఆగస్టు 2 (నినాదం):** మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం నూ తన కార్యవర్గాన్ని ఆది వారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సంఘం అధ్య క్షులు దేవస్తాని సాంబయ్య, గౌరవ అధ్యక్షులు మొండయ్య, ఉపాధ్యక్షులుచేరాల రాజమౌళి,కార్య దర్శి దేవసాని సాంబయ్య (చంటయ్య), డైరెక్టర్లు వేముల తిరు పతి,కొక్కుల రాజయ్య, దేవసాని రమేష్, నాగుల మొగిలి నాగుల సాంబయ్య, నాగులశ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనఅధ్యక్షుడిని పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు శాలువాలతో సత్కరించిశుభాకాంక్షలు తెలిపారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 3 ఆగస్టు 2026


# సన్నబియ్యం పంపిణీ ఎక్కడ ?



**చెన్నూరు పట్టణశీ మండలంలో ఇంకా మొదలు కాని సరఫరా**

**3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్న ప్రభుత్వం లబ్ధిదారుల ఎదురు చూపులు**



**చెన్నూరు, ఆగస్టు 2 (నినాదం):** ప్రభుత్వం పేద ప్రజలకు అందించే ఉచిత సన్నబియ్యం పంపిణీ చెన్నూరు మండలంలో ఇంకా అడుగు ముందుకు పడలేదు. ఈ నెల 1వ తేదీ నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో సరఫరా జాడ కనిపించడం లేదు. కొన్ని రేషన్ షాపులకు బియ్యం నిల్వలు చేరిన లబ్ధిదారులు. నిరాశతో. ఎదురుచూస్తున్నారు. జాప్యంపై సర్వత్రా ఆందోళన: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రకటించినప్పటికీ, మండలంలో అధికారుల సమన్వయ లోపం కారణంగా సరఫరా నిలిచిపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆహార భద్రత కార్డుదారుల ఇబ్బందులు: సాధారణంగా ఒకటో తేదీ నుంచే రేషన్ పంపిణీ ఊపందుకోవాల్సి ఉండగా, ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రకటించిన సన్నబియ్యం కోసం 2 వ తేదీ వరకు వేచి చూసిన లబ్ధిదారులకు నిరాశే ఎదురైంది . మార్కెట్లోనే కొనుగోళ్లులి: రేషన్ బియ్యం అందకపోవడంతో పేద కుటుంబాలు బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు బియ్యాన్ని కొనుగోలు చేయాల్సి వస్తోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు తక్షణమే స్పందించి, చెన్నూరు పట్టణ మరియు మండలంలోని అన్ని రేషన్ దుకాణాలకు సన్నబియ్యం నిల్వలను చేరవేసి, పంపిణీని త్వరితగతిన ప్రారంభించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

## కాంగ్రెస్ నేతలంతా సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**ముఖ్య నేతల సమావేశంలో కొలను శ్రీనివాస్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట కె ఎస్ ఆర్ నివాసం వద్ద ప్రగతి నగర్ డివిజన్ లోని 191 కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, ఇందరన్న కాలనీ,రెడ్డీ అవెన్యూ కాలనీ, నిజాంపేట్ (పాత విలేజ్) ముఖ్య నాయకులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ముఖాముఖి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ప్రగతి నగర్ 276 కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర్ రెడ్డి (తాతి రెడ్డి) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య నాయకులందరూ కాలనీల ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ మాకు తెలియజేయండి. కాలనీలలో అసలు సమస్యలు లేకుండా అభివృద్ధి చేద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారి లేఅవుట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసు వరగాని, డిసిసి ప్రధాన కార్యదర్శి రావూరి మౌలేశ్వరరావు, పంగా శ్రీనివాసరావు, ఫణి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సత్య ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు మండలాల క్రికెట్ పోటీల్లో తల్లాడ ప్రథమ బహుమతి

**మెడికల్ సూపర్ డెంట్ దశరథ్ నాయక్ కు ఘన సన్మానం**



**తల్లాడ, ఆగస్టు 2(నినాదం) :** ఖమ్మంలో జరిగిన నాలుగు మండలాల క్రికెట్ పోటీల్లో తల్లాడ సత్తా సాటి ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఆదివారం ఖమ్మంలో కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన తల్లాడ క్రీడాకారులు ప్రథమ స్థానాన్ని సాధించారు. ద్వితీయ స్థానాన్ని ఏన్కూర్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు కోదాడ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు. ఓడినవారు నిరాశ పడకుండా మరలా రాణించాలని సూచించారు. అనంతరం ఆయనను ఇరుజట్ల క్రీడాకారులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. తల్లాడ క్రీడాకారులను పడగలూరు సురేష్ తీసుకెళ్లి దగ్గరుండి పర్యవేక్షించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల, నుంచి,రాము,ధన,శ్రీకాంత్, సూర్య,రంగ నాగి,రవి, సందీపు, రమేష్,ఉపేందర్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ

**ముఖ్య అతిథి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**





**వెల్దుర్తి, ఆగస్ట్ 2 (నినాదం):** రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గత నెలలో మాసాయిపేట మండల ప్రజల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల (ఐ క్యాంపు) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ ఐ క్యాంపులో నిపుణులైన వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలు అవసరమైన లబ్ధిదారులను గుర్తించారు. అనంతరం వారికి ప్రత్యేకంగా కంటి అద్దాలను తయారు చేయించి, నేడు మాసాయిపేట మండల కేంద్రంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాజన్న ఫౌండేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవసరమైన వైద్య సేవలు పొందలేని ప్రజలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలు మాలాంటి పేదవారికి కళ్ళజోడు పంపిణీ చేసినందుకు అందరూ మంచిగా ఉండాలని దీవెనలు అందించారు కొంతమంది ఆపరేషన్లు చేసుకున్న వారు కొనియాడారు ఇలాంటి నాయకుడు కావాలని పదేపదే వారి ముందు గ్రామములో అంటున్నారు ఇప్పటివరకు ఏ ఒక్క నాయకుడు ముందుకు వచ్చి పేద ప్రజల గురించి పట్టించుకునే నాథుడే లేడు అని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ పసుల వెంకటేశం, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పెరమండ్ల రమేష్, పంజా వెంకటేశం, సీనియర్ నాయకుడు మాజీ ఎంపిటిసి సిద్ధిరాములు గౌడ్, డైరెక్టర్ఉదండపు రం నరసింహులు , ఇతర గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ ఇతర గ్రామాల ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పట్నం రుక్కమ్మకు నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

**సీఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు,ఎంపీలతో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి పాల్గొన్నారు**



**చేవెళ్ల ఆగస్టు 2 (నినాదం):** మాతృవియోగానికి గురైన పట్నం కుటుంబాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరామర్శించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ పరిసర జేపిఎల్ కన్వెన్షన్ లో నిర్వహించిన దశ దినకర్మలో ముఖ్యమంత్రి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసిరి సీతక్కలతో కలిసి హాజరై రుకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డిని పట్నం సున్నితమ్మను పలకరించారు. అలాగే తన ప్రత్యర్థి అని అనుకోకుండా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డిని సైతం పలకరించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గండి విట్టల్, మాజీ ఎమ్మెల్యేలు కేస్ రత్నం, వివిధ మండల నాయకులు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్నం రుక్కమ్మ కు నివాళులు అర్పించిన భీమ్ భరత్

**చేవెళ్ల ఆగస్టు 2 (నినాదం ):** తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ ఎం ఎల్ సి పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎల్ ఎల్ ఏ నరేందర్ రెడ్డి వారి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ దశ దిన కర్మ లో చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేన భీమ్ భరత్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమనులవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు సత్య నారాయణ మున్సిపల్ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి మాజీ అధ్యక్షులు మానయ్య వెంకటాపురం మహేందర్ రెడ్డి మాజీ జడ్పిటిసి భాస్కర్, దయానంద్ గౌడ్, బిక్షపతి, శ్రీశైలం, ఎం డి పాషా మండల సీనియర్ నాయకులు సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు..



## టిఆర్ఎస్‌లో చేరిన బిజెపి నాయకులు

**కావాలి వీరఆంజనేయులు ముదిరాజ్,**

**కాంగ్రెస్ పార్టీ అబిలాష్ రెడ్డి.**

**టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయండి.**

**టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ బేగరి రాజు**

**టిఆర్ఎస్ జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్.**

**కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానిస్తున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్**




**చేవెళ్ల ఆగస్టు 02 (నినాదం):** టిఆర్ఎస్ పార్టీ పంచ జన్య విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం, సిద్ధాంతాలు వచ్చి టిఆర్ఎస్ పార్టీలో అత్యధికంగా చేరుతున్నారని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్ అన్నారు ఆదివారం నాడు హైదరాబాద్ లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం షాబాద్ మండలం చిన్న సోలిపేట్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కావలి వీరఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అభిలాష్ రెడ్డి లు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్ , టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జి బేగరి రాజు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి శివ శంకర్ వారిని కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీ ఆహ్వానించారు సందర్భంగా పార్టీల చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ తీసుకున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని అని అన్నారు, పంచ జన్య విద్యా, వైద్యం, ఉపాధి, వ్యవసాయం సామాజిక న్యాయం, ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదని అది కవితమ్మ సాధ్యపడిందని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్ ప్రజాపతి, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఎండి అన్వర్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి,ఆర్ విజయ్ భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు


# గుట్కాతో ఆరోగ్యానికి ముప్పు

**బానిసగా మారుతున్న యువత**

**క్యాన్సర్ ను ఆహ్వానించినట్లే**

**తల్లాడ లో నిషేధించిన ఆగని అమ్మకాలు**





**తల్లాడ, ఆగస్టు 2(నినాదం) :** గుట్కా తినడం ప్రాణాంతకమని అని తెలిసిన క్యాన్సర్ ను పిలిచి మరి ఆహ్వానిస్తున్నట్లే పరిస్థితులు మారాయి నేటి యువత గుట్కాలకు బానిసలుగా మారుతున్నారు నేడు ఎక్కడ చూసినా యువత నోటిలో గుట్కా తంబాకు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం నిషేధం విధించినప్పటికీ యదేచ్ఛగా గుట్కా తంబాకు అమ్మకాలు జోరుగా నడుస్తున్నాయి. గుట్కాకైని ,పాన్ మసాలా, జర్దా తంబాకు, ఇవన్నీ స్మోక్ లెస్ బాకోగా పరిగణిస్తారు. పొగ రాదు కానీ ప్రమాదం మాత్రం సిగరెట్ తో ఎక్కువగా ఉంటుంది. గుట్కా తో 28 రకాల క్యాన్సర్ కారకాలు ఉన్నాయి. నిత్యం నమిలితే నాలుక బుగ్గ చిగుళ్లు గొంతు క్యాన్సర్ వస్తుంది. ప్రపంచం లో 90 శాతం నోటి క్యాన్సర్ లు పొగాకు వల్లే వస్తున్నాయి. నోరు తెలుసుకోలేని జబ్బు, బుగ్గ లోపల చర్మం గట్టి పడి ఒక వేలు కూడా పెట్టలేరు తినడం మాట్లాడం కష్టం. ఇది క్యాన్సర్ కు మొదటి దశ సూచిక పళ్ళు పడవడం పళ్ళు ఎర్రగా నల్లగా మారుతుంటాయి. చిగుళ్లు కుళ్ళి పోయి నోటి దుర్వాసన వస్తూ ఉంటుంది. పళ్ళు ఊడి పోతాయి. లుకో ప్లాకి యా నోటిలో తెల్లని మచ్చలు వస్తాయి ఇవి క్యాన్సర్ గా మారడానికి 20 శాతం ఉంటుంది. శరీరం మొత్తనికి జరిగే అనర్థాలు గుండె జబ్బులు నికోటిన్ వల్ల బీపీ పెరుగుతుంది. గుండె వేగం పెరుగుతుంది. హార్ట్ ఎటాక్ పక్ష వాతం రిస్క్ 2.. 3 రెట్లు ఎక్కువ నోటి క్యాన్సర్ కాకుండా అన్న వాహిక క్లోమం కిడ్నీ మూత్రాశయం క్యాన్సర్ లు కూడా వస్తాయి. గర్భిణి స్త్రీలకు డేంజర్ బిడ్డ ఎదుగుదల లోపం తక్కువ బరువు తో పుట్టడం కడుపులో చనిపోవడం వంటివి జరుగుతాయి. జీర్ణవ్యవస్థ అల్సర్ ఎసిడిటీ ఆకలి మందగించడం పోషకాహార లోపం డయాబెటిస్ టైప్ 2 షుగర్ వచ్చే రిస్క్ 30 నుంచి 40 శాతం పెరుగుతుంది. ఎముకలు గుల్ల త్వరగా ఇరుగుతాయి. మానసిక సామాజిక అనర్థాలు నికోటిన్ హెరాయిన్ కోకేన్ కంటే బలమైన వ్యసనం మానేద్దాం అనుకున్న మానేయలేరు. కుటుంబ సమస్యలు నోటి దుర్వాసన వల్ల భార్య భర్త దూరం అవుతారు. పిల్లలు కూడా అలవాటు చేసుకునే ప్రమాదం . పని సామర్థ్యం తగ్గుతుంది. ఏకాగ్రత తగ్గుతుంది త్వరగా అలిసి పోతారు.

**గుట్కాలో ఉండే విషపదార్థాలు నికోటిన్**

వ్యసనం కలగించేది సూపరీ కాన్సర్ కారకం నోరు గట్టి పడేలా చేస్తుంది. సున్నం నోటి పొరను కాల్చేస్తుంది. బారీ లోహాలు సీసం ఆర్సీనిక్ క్యాడ్మియం ఇవి స్లో పాయిజన్ నైట్రో సమైన్స్ అతి ప్రమాదకర క్యాన్సర్ కారకాలు

**ఒక చేదు నిజం**

భారత్ లో ప్రతి ఏటా 10 లక్షల మంది పొగాకు వల్ల చనిపోతున్నారు. ప్రతి ఆరు సెకన్ల కు ఒకరు పొగాకు వల్ల చనిపోతున్నారు. నోటి క్యాన్సర్ పేషంట్ల లో 80 శాతం మంది గుట్కాకైని అలవాటు ఉన్నవారే 40 ఏళ్ల లోపు వచ్చే గుండె పోటుకు ప్రధాన కారణం పొగాకు నమలడం

**పొగాకు మానేస్తే లాభాలు**

20 నిమిషాల్లో బీపీ గుండె వేగం నార్మల్ అవుతుంది. 24 గంటల్లో గుండె పోటు రిస్క్ తగ్గడం మొదలు అవుతుంది. రెండు వారాల్లో రుచి వాసన తెలియడం మొదలు అవుతుంది. నెలలో దగ్గు ఆయాసం తగ్గుతాయి. ఏడాది లో గుండె జబ్బు రిస్క్ తగ్గుతుంది. ఐదు సంవత్సరాల లో నోటి క్యాన్సర్ రిస్క్ సగానికి తగ్గుతుంది. గుట్కా తంబాకు యువత మానుకోవాలి. యువత చాల వరకు గుట్కా తినడం వల్ల చిన్న వయస్సు లోనే క్యాన్సర్ సోకుతుంది. దీంతో అనారోగ్యం తో చనిపోవడం జరుగుతుంది.

సోమవారం, తెలంగాణ
03 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో కోదాడ విద్యార్థుల సత్తా



**కోదాడ, ఆగస్టు 2 (నినాదం):** హైదరాబాద్‌లో జరిగిన 2వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్--2026లో కోదాడకు చెందిన కరాటే క్రాంతి అకాడమీ విద్యార్థులు పలు పతకాలు సాధించి ప్రతిభ చాటారు. మోకా అక్షయ కుమిటే విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా, కొండపల్లి శ్రీనిత్య, కడారు ఏశ్వంత్ కుమార్ సిల్వర్, గురజాల ఉద్వేక్ బ్రాంజ్ మెడల్స్‌కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో కోదాడకు మంచి గుర్తింపు తీసుకొచ్చారు. విజేతలను కరాటే మాస్టర్ కొండపల్లి క్రాంతికుమార్ అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ముష్కి చెరువు వద్ద ఘనంగా 'మెగా ప్లాంటేషన్ డ్రైవ్'



**రాజేంద్రనగర్, ఆగస్టు 2( నినాదం):** నార్సింగి సర్కిల్ పరిధిలో ప్రకృతిని మనం రక్షిస్తే.. ఆ ప్రకృతే మనల్ని రక్షిస్తుందనే ఉన్నతమైన ఆశయంతో ముష్కి చెరువు పరిసర ప్రాంతాల్లో ఆదివారం భారీ ఎత్తున 'మెగా ప్లాంటేషన్ డ్రైవ్' గ్రాండ్ గా నిర్వహించబడింది. చెరువు చుట్టుపక్కల ఉండే కాలనీవాసులు, ప్రకృతి ప్రేమికులు ఏకమై ఈ పర్యావరణ పరిరక్షణ మహత్కార్యానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో హాల్‌మార్క్ విసినియా, మైహోమ్ అవతార్, సాయి గౌతమ్ కాలనీ, ఆర్చిడ్ అపార్ట్‌మెంట్స్, పెంటయ్య కాలనీ, కులీ కుతుబ్ షా కాలనీ నివాసితులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రకృతి ప్రేమికులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ మద్దతు తెలిపారు.

**కార్యక్రమం యొక్క ముఖ్య వివరాలు:**

**500నేటివ్ మొక్కలు:** ప్రాంతీయ వాతావరణానికి తగిన సుమారు 500నేటివ్ మొక్కలను చెరువు పరిసరాల్లో నాటాలన్నారు.

**భారీ భాగస్వామ్యం:** పర్యావరణ స్పృహతో చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా శ్రమదానంలో పాల్గొన్నారు.

**ముఖ్య సందేశం:** "మొక్కలను నాటడం మాత్రమే కాకుండా, వాటిని సంరక్షించి పెద్దవి చేసే వరకు బాధ్యత తీసుకుంటాం" అని స్థానిక నివాసితులు పునరుద్ఘాటించారు. పరిసర ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంచడం మరియు ముష్కి చెరువు పర్యావరణ వ్యవస్థను పునరుద్ధరించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ డ్రైవ్‌ను పలువురు అభినందించారు. చెరువు పరిరక్షణకు, భవిష్యత్ తరాల స్వచ్ఛమైన గాలికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

## కారు యూనియన్ సర్పంచ్‌గా బానోతు శంకర్ నాయక్ విజయం



**కోదాడ, ఆగస్టు 2 (నినాదం):** కోదాడ పట్టణంలోని సాయి గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన కారు యూనియన్ సర్పంచ్ ఎన్నికల్లో బానోతు శంకర్ నాయక్ ప్రత్యర్థిపై 130 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఫలితాల అనంతరం సభ్యులు ఆయనకు పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు. తనపై నమ్మకం ఉంచిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపిన శంకర్ నాయక్, యూనియన్ సమస్యల పరిష్కారం, సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రపంచంలో అత్యంత విలువైనది స్నేహం

కౌన్సిలర్ ఉమఅంజన్ గౌడ్



**కోదాడ,ఆగస్టు 2(నినాదం):** కోదాడ పట్టణంలో ని 30 వ వార్డులో ఈరోజు స్నేహితుల దినోత్సవ సందర్భంగా 30 వ వార్డు కౌన్సిలర్ ఉమఅంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్న అనంతరం ఉమాఅంజన్ గౌడ్ మాట్లాడుతూ ఈ సృష్టిలో కల్మషం లేనిది స్నేహమేనని స్నేహానికి వయస్సు కులం దేశం అంటూ హద్దులు లేవని మనుషులు నిజమైన స్నేహం చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో గునగంటి రాధిక బత్తిని నాగమణి అనురాధ లక్ష్మి నిర్మల తేజ సుజాత ఉష అశ్విని వరలక్ష్మి విజయ మధు శైలజ రమ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు









**ఎల్బీనగర్, ఆగస్ట్ 2,(నినాదం):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురై ప్రభుత్వానికి పతనం తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఆదివారం జరిగిన ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను పూర్తిగా కాలరాసిందని ఆయన విమర్శించారు. కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత ప్రయోజనాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల కారణంగానే గతంలో రైతులు ఢిల్లీలో చారిత్రాత్మక ఉద్యమం చేపట్టారని, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ పోరాటాలన్నీ కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతకు నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, విద్యార్థి--యువజన వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు, కనీస వేతనాల అమలు, ఉపాధి భద్రత కల్పించాలని కోరారు. అనంతరం మహాసభలో పాల్గొన్న సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, దేశంలో అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న వారు అసంఘటిత రంగ కార్మికులేనని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ యజమానులకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు, కార్మిక సంఘాలు, రైతు, విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యత ద్వారానే వారి హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ యూసఫ్, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు, రామస్వామి, బి.దత్తు నాయక్, శేఖర్ రెడ్డి చందు యాదవ్, కొమ్మ గళ్ళ రాజు, పబ్బతి లక్ష్మణ్, నరసింహారెడ్డి, దేవేంద్ర గౌడ్, బ్రహ్మచారి ,యాదగిరి, ఆర్టీసీ వెంకన్న, శివ చంద్రశేఖర్ అనిల్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మెట్రో కారిడార్‌ను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మెట్రో సాధన సమితి పాదయాత్ర







**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (నినాదం):** హైదరాబాద్ మెట్రో ఫేజ్-2(టు) కింద మేడ్చల్ మెట్రో కారిడార్ పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ, మేడ్చల్ మెట్రో సాధన సమితి (ఎం ఎం ఎస్ ఎస్ ) ఆదివారం జీడిమెట్లలోని గాంధీ విగ్రహం నుండి జేబీఎస్ మెట్రో హబ్ వరకు శాంతియుత పాదయాత్రను నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఉత్తర హైదరాబాద్ నలుమూలల నుండి నివాసి సంక్షేమ సంఘాలు (ఆర్ డబ్ల్యూ ఏ ) లు సీనియర్ సిటిజన్లు, మహిళలు, యువత, నిపుణులు మెట్రో మద్దతుదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్లే కార్డులు చేత పట్టుకొని, భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం సమన్వయంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-××(టు) ముఖ్యంగా మేడ్చల్ కారిడార్ కు ఆమోదం తెలుపుతూ పనులను ప్రారంభించి పూర్తి చేయుటకు నాన్యతా ప్రమానాలతో పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మెట్రో సాధన సమితి సభ్యులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నివాస, పారిశ్రామిక, విద్యా, ఐటీ ప్రాంతాలలో ఉత్తర హైదరాబాద్ ఒకటిగా ఆవిర్భవించిందని, సమర్థవంతమైన ప్రజా రవాణా వ్యవస్థ లేకపోవడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ, రహదారి భద్రతా సమస్యలు, కాలుష్యం, సుదీర్ఘ ప్రయాణ సమయాలను ఎదుర్కొంటోందని ఎంఎంఎస్ఎస్ ప్రతినిధులు పేర్కొన్నారు. రాజకీయ విభేదాలకు అతీతంగా వ్యవహరించి, హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు త్వరితగతిన ఆమోదం లభించి, అమలు జరిగేలా కలిసి పనిచేయాలని సమితి ఇరు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. మెట్రో అనేది రాజకీయ సమస్య కాదని, ఇది లక్షలాది మంది ప్రయాణికులకు ప్రయోజనం చేకూర్చే హైదరాబాద్ నిరంతర ఆర్థిక వృద్ధికి తోడ్పడే ఒక ప్రజా అవసరమని అది నొక్కి చెప్పింది. ఈ పాదయాత్ర ఒక నిరంతర ప్రజాస్వామ్య ఉద్యమంలో భాగమని ఎంఎంఎస్ఎస్ ప్రకటించింది. మేడ్చల్ మెట్రో కారిడార్ మొదటి పిల్లర్ నిర్మించే వరకు శాంతియుత ప్రజా అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని మేడ్చల్ మెట్రో సాధన సమితి పునరుద్ఘాటించింది.

## సాలురా మండలంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 2: (నినాదం ):** సాలురా మండలంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హున్సా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సొంత ఖర్చులతో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఖాజాపూర్ గ్రామంలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు చిద్రపు అనిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. సాలురా మండల కేంద్రం లో సర్పంచ్ ల ఫోరం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ 2, మండల పార్టీ సూపర్వైజర్లకు ఘనంగా సన్మానించారు. జాడి గ్రామంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మందర్న రవి, పిఆర్టియు మాజీ జిల్లా అధ్యక్షులు ఇళ్తేపు శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అల్లే రమేష్, కార్యదర్శి ఖాజాపూర్ అశోక్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా... కార్యకర్తకు భరోసాగా!

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు, ఆగస్టు 2 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం బోడంగ్ పూర్తి గ్రామానికి చెందిన, బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షులు, 7వ వార్డు సభ్యులు రేవెల్లి నరేష్ తీవ్ర అనారోగ్యంతో రెండు కిడ్నీలు మరియు ఊపిరితిత్తుల సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అట్టి విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్యులను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం నరేష్‌కి ధైర్యం చెబుతూ, నీకు మేమున్నామని, పార్టీ అండగా ఉంటుందని నీవు ధైర్యంగా ఉండాలని, నీవు త్వరగా కోలుకుంటావని భరోసా కల్పించారు. అంతేకాకుండా, తన వ్యక్తిగత తరఫున ఆర్థిక భరోసా సహాయాన్ని అందించి తన పెద్ద మనసును చాటుకున్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి నరేష్ కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా, బోడంగిపర్తి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో పాల్గొన్నారు.

## నుచ్చుగుట్ట తాండలో భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాల మహోత్సవం





**ఆమనగల్లు, ఆగస్టు 2(నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నుచ్చుగుట్ట తాండలో బోనాల మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్పర్సన్ గీత ఆచారి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తాండ ప్రజలందరూ చిన్నాపెద్దా తేడా లేకుండా భారీ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆచారి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా పోచమ్మ పండుగ వేడుకలు

- అంటు వ్యాధులు సోకకుండా చూడాలి
- పెద్దోళ్ల గంగారెడ్డి వెల్లడి



**ఆర్మూర్ , ఆగస్టు 2 ( నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో గల పడకంటి మొటాటి రెడ్డి సంఘం అధ్యక్షుడు పెద్దోళ్ల బాపురెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా పోచమ్మ పండుగ నిర్వహించారు. సంఘ భవనం గోడకు గల మైసమ్మకు,సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సంఘ భవనం నుండి డప్పు వాయిద్యాలతో,చప్పుళ్ళతో ఊరేగింపుగా వెళ్లి బస్టాండ్ లో గల పోచమ్మ తల్లి వద్దకు చేరుకున్నారు. పోచమ్మ చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి గంపలో తీసుకొచ్చిన అన్నం, బెల్లమన్నం ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి, ఎలాంటి అంటూ వ్యాధులు సోకకుండా చూడాలని మొక్కులు చెల్లించారు. కొబ్బరికాయలు కొట్టారు. బండారు వేసి కల్లుసాక పోసారు. పుట్నాలు, బెల్లం, ఓమ, మిశ్రమంతో కూడిన ప్రసాదాన్ని స్వీకరించారు. పోచమ్మ, గుండేలవ్వ తల్లి కోసం గొర్రెలను,తల్లి సన్నిధిలో బలిచ్చారు. పొట్టేలు జడ్త ఇవ్వగానే పులోరియా, పులోరియా అంటూ నినదించారు. ఈ సందర్భంగా పడకంటి మొటాటి రెడ్డి సంఘం అధ్యక్షుడు పెద్దోళ్ల బాపురెడ్డి మాట్లాడుతూ, ఆషాడ మాసంలోని ఆదివారం పోచమ్మ పండుగను నిర్వహించుకోవడం, పూర్వం నుండి వస్తున్న సంప్రదాయ ఆచారం. గ్రామం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, సమస్త జీవకోటి ప్రాణులన్నీ బాగుండాలని కోరారు. ఈకార్యక్రమంలో కోళ్లకాడు కంకణాల రవి, మాజీ అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్, పడకంటి బాపురెడ్డి, పంచాక్షర్ రెడ్డి, సాయరెడ్డి, మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మధు రెడ్డి, చిన్న గంగారెడ్డి, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ స్థలం గ్రామపంచాయతీకే చెందాలి

గట్ల నర్సింగాపూర్ సర్పంచ్ అజయ్ కుమార్

**భీమదేవరపల్లి, ఆగస్టు 2 (నినాదం):** గ్రామపంచాయతీ కార్యాలయానికి చెందిన స్థలాన్ని గ్రామపంచాయతీ ఆధీనంలోకి అప్పగించాలని గట్లనర్సింగాపూర్ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. 1992లో కొనుగోలు చేసిన గ్రామపంచాయతీ స్థలంలో ఉన్న డెయిరీ భవనాన్ని ఖాళీ చేయాలని ఏప్రిల్‌లో పాలకవర్గం తీర్మానం చేసి పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన రాకపోవడంతో ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి భవనానికి తాళం వేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు తగిన స్థలం లేక గ్రామసభలు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటూ, జిల్లా, మండల అధికారులు జోక్యం చేసుకుని గ్రామపంచాయతీ స్థలంపై పూర్తి హక్కులు కల్పించాలని సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్, ఉపసర్పంచ్ బొడిగె శ్రీనివాస్, వార్డు సభ్యులు కోరారు.



# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## బైక్ దొంగతనాల నిందితుడికి జ్యుడీషియల్ రిమాండ్

–జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

–నిందితుడికి జైలు శిక్ష.. అక్కన్నపేట ఎస్సై చాతరాజ ప్రశాంత్




**హుస్నాబాద్, ఆగస్ట్ 02 (నినాదం):**
అక్కన్నపేట బైక్ దొంగతనాల, చోరీ కేసుల్లో నిందితుడైన కట్కూర్ గ్రామానికి చెందిన గొల్లెన సురేష్ (తండ్రి: సన్నప్పు చొక్కయ్య)ను ఆగస్టు 1న అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు జల్సాలకు అలవాటుపడి చుట్టుపక్కల గ్రామాలు, మండలాల్లో చిన్నచిన్న చోరీలు, బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. అనంతరం నిందితుడిని గౌరవ న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.ప్రాథమిక విచారణలో తరిగొప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన బైక్ దొంగతనం కేసులో కూడా నిందితుడు గతంలో రిమాండ్ అయినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఇతనికి సంబంధించిన ఇతర కేసులపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

–అందజేసిన కౌన్సిలర్ పాపిశెట్టి రాము



**కల్వకుర్తి ఆగస్టు 2 (నినాదం):**
వెల్దండ మండలంలోని రాఘాయిపల్లి గ్రామంలో కోనేటి లక్ష్మమ్మ గత కొంత కాలంగా అనారోగ్యాగా బాధ పడుతూ మరణించారు. ఈ విషయం ఆమనగల్ కౌన్సిలర్ పాపి శెట్టి రాము ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు మరియు కౌన్సిలర్ పాపిశెట్టి రాము కుటుంబ సభ్యులకు 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన వార్డు సభ్యులు సామ. ఈదన్న. మాజీ వార్డు మెంబర్ సామ. రాజు మరియు గ్రామ పెద్దలు సామ. ఈరయ్య కుమార్ పాల్గొన్నారు


## కుటుంబ కలహాలతో గృహిణి మృతి

–పీఎస్ లో ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు




**జవహర్ నగర్, ఆగస్టు 2 (నినాదం):**
కుటుంబ కలహాలతో ఓ గృహిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... యాప్రాల్ ప్రాంతం లో బి. బాలరాజు భార్య లలిత ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. బాలరాజు ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు చోటు చేసుకుంటున్నాయి. మూడు నెలల క్రితం లలిత(28) ను భర్త కొట్టడంతో నాగర్ కర్నూల్ జిల్లా కేశంపేట తండా అయిన పుట్టింటికి వెళ్ళింది. మూడు రోజుల క్రితం బాలరాజు వద్దకు లలితను తన అన్నబాధ్య తీసుకువచ్చాడు. కోపంతో రగిలిపోయిన బాలరాజు భార్య లలిత బామ్మర్ది బాధ్య ను కొట్టాడు. ఈనెల 1వ తేదీన భార్య లలిత వాటర్ హీటర్ బకెట్లో చేతిని పెట్టుకుందని స్థానికులు బాలరాజుకు సమాచారం అందించారు. వెంటనే లలితను ఆర్మీ దావకానాకు తరలించగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. హీటర్ బకెట్ కు సంబంధించిన ఘటన భర్త బాలరాజు వేధింపులతోనే లలిత మరణించి ఉంటుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు లలిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కంటైనర్ ఢీకొని మహిళ మృతి



**మిర్యాలగూడ ఆగస్టు 2 (నినాదం ):**
మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు రవీందర్ నగర్ అద్దంకి నార్కెట్ పల్లి రహదారిపై కంటైనర్ బైక్ ని ఢీకొట్టడంతో మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ట్యాంకు తండాకు చెందిన ధనావత్ సేవ్య ధనావత్ కమిలి తన టు వీలర్ పై వారి నూతన ఇంటికి సంబంధించిన మార్బుల్స్ తీసుకురావడానికి మిర్యాలగూడ కు వస్తు రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి నెల్లూరుకు వెళ్లే కంటైనర్ ఢీకొట్టడంతో కమిలి(45) అక్కడికక్కడే మృతి చెందింది. సేవియాకు స్వల్ప గాయాలు అవటంతో స్థానిక ఏరియా హాస్పిటల్కు తరలించారు. అద్దంకి నార్కెట్పల్లి రహదారి పక్కన కంకర క్రషర్ మిల్లులు పెద్ద పెద్ద వాహనాలు మూల మలుపుల వద్ద యూటర్న్ తీసుకోవటం ఇబ్బందిగా ఉండటం వల్ల ప్రమాదాలు మూల చౌరస్తా వద్ద నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ స్థానిక అధికారులు ప్రజాప్రతిని పట్టించుకోవడంలేదని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో రోడ్డు పక్కనే ఉన్న బైకు ధ్వంసం అయినట్టు స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నూతన బోనాల కమిటీ ఏర్పాటు



**చేవెళ్ల ఆగస్టు 02 (నినాదం):-**
ఆషాఢ మాస బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు చేవెళ్ల మున్సిపల్ 18వ వార్డు అంగడి బజారు కాలనీలో నూతన బోనాల కమిటీని వార్డు పెద్దలు ఏర్పాటు చేశారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లు కాలనీ పెద్దలు తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా చాకలి మహేందర్, ఉపాధ్యక్షుడిగా దేవేందర్, కార్యదర్శులుగా ఉవ్వగుంట నరేందర్, దాసరి నర్సింలు, కోశాధికారిగా రిషిని నియమించారు.

## తెలంగాణ భూమి పుత్రులకు అవకాశం ఇవ్వాలి



**తొర్రూర్ , నినాదం న్యూస్:**
పాలకుర్తి సోమనాథుడు, పోతనామాత్యుడు, కాలోజీ చాకలి ఐలమ్మ, ప్రొఫెసర్ జయశంకర్ లాంటివారు జన్మించిన పోరుగడ్డ అయినటువంటి ఓరుగల్లు జిల్లాలో ప్రప్రదమ సమావేశం నిర్వహించడం వారి వారసత్వాన్ని భవిష్య త్తు తరాలకు అందించడమే అని వేదిక సుస్పష్టం చేసింది. తెలం గాణ బ్రాహ్మణ అస్తిత్వం పోరాటం కోసమే తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదికగా ఉస్మానియా యూనివర్సిటలో చుక్కారామయ్య చేతుల మీదుగా ఆశీర్వాదం తీసుకొని ఏర్పడింది. ఉద్యమ కార్యాచరణలో భాగంగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక తెలంగాణ బ్రాహ్మణ ఏకతా కోసం తెలంగాణ బ్రాహ్మణ ఐక్య వేదికగా వరిణామం చెందబోతుంది అని వేదిక ప్రముఖులు తెలియజేశారు. భవిష్యత్తులో 1000 మంది రాష్ట్ర నాయకులతో ఈ దేశ చరిత్రలోనే న భూతో నభవిష్యత్తు అన్న రీతిలో ఒక మెగా జంబో కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణబ్రాహ్మణ సౌభాగ్యంతో పాటు తెలంగాణ బహుజన సంక్షేమ కోసం తెలం గాణ బ్రాహ్మణులు అంతా కలిసి పనిచేయాలని దామాషా పద్ధతిలో తమకు దక్కాల్సిన వాటా కోసం పోరాడుతూనే సబ్బండ వర్గాలతో కలిపి తెలంగాణ ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయడానికి ముందుకు సాగుతామని సమావేశంలో పాల్గొన్న అందరూ ఏకగ్రీవ తీర్మానంచేశారు. తెలంగాణలో నామినేట్ పదవుల్లో గాని మిగతా భవిష్యత్తులో జరిగే ఎన్నికల విషయంలో కానీ కేవలం తెలంగాణ భూమి పుత్రులకు మాత్రమే అవకాశం ఇవ్వాలని అలాగే నిజాయితీగా కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి ప్రచారం చేసిన అసలు శిష్యులు కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే స్థానాలు ఇవ్వాలని పార్టీలో ఫిరాయించినటువంటి దొంగలకు, సీమాంధ్ర పెత్తందారులకు, వలస వాదులకు పెద్దపీట వేయడం తగదని ప్రభుత్వాన్ని కోరింది.తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక తెలంగాణ అస్తిత్వాన్ని గౌరవించే వేరే రాష్ట్రాల నుంచి ఇక్కడ సరైన ప్రతి బ్రాహ్మణులను కడుపులో పెట్టుకుంటుందని కాదని తెలంగాణ వాదాన్ని నీరసపరిచే చర్యలు చేసే వారి పట్ల కన్నెర్ర చేసి వారితో కధనానికి సిద్ధం పడుతుందని మన తెలంగాణ మన బ్రాహ్మణ్యం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తామని వక్తలు ప్రకటించారు. ముఖ్యంగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు విషయంలో ప్రభుత్వం నియమించిన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పట్ల వేదిక పూర్తి వ్యతిరేకతను ప్రకటించింది. తెలంగాణ భూమి పుత్రుడు ఎందరో ఉండగా అందులో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి అధికారంలోకి రావడానికి తమ వంతుగా అనేక సేవలు చేసినటువంటి అసలు శిష్యులు కాంగ్రెస్ కార్యకర్తలను తెలంగాణ ఉద్యమకారులను విస్మరించి సీమాంధ్ర నుంచి వచ్చిన వాళ్లకు పదవులు ఇవ్వడం తెలంగాణఅస్తిత్వాన్ని అగౌరపరిచినట్లే అని కాబట్టి ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

## కోత్తపేటలో అగ్రసేన్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 14వ శాఖ ప్రారంభం



**హైదరాబాద్ బ్యూరో , ఆగస్టు 2 (నినాదం) :**
అగ్రసేన్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ తన 14వ శాఖను కోఠాపేట ఎక్స్ రోడ్‌లోని లక్ష్మీనగర్ కాలనీలో ప్రారంభించింది. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శాఖను ప్రారంభించారు.ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ కేడియా మాట్లాడుతూ, కొత్త శాఖ ప్రారంభంతో బ్యాంక్ సేవలను తెలంగాణలో మరింత విస్తరిస్తున్నామని తెలిపారు. ఖాతాదారులు బ్యాంక్ అందిస్తున్న డిపాజిట్ పథకాలు, రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.కొత్త శాఖలో 24 గంటల ఏటీఎం, సేఫ్ డిపాజిట్ లాకర్లు తో పాటు ఆధునిక బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని సీనియర్ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ అగర్వాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇతర డైరెక్టర్లు, అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**చేవెళ్ళ ఆగస్టు 02( నినాదం):-**
గుర్తుతెలియని వాహనం ఢీకొని రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్, తండ్రి కుమ్మరి అంజయ్య వయస్సు 35 సంవత్సరాలు, ఓ పెట్రోల్ బంకులో ఆఫీస్ భాయిగా పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. రోజు లాగానే శనివారం తేదీ 01-08-2026 రాత్రి దాదాపు:15 : 10 సమయంలో , చేవెళ్ల వైపు నుండి గుండాల గ్రామానికి తన హీరో ప్యాషన్ మోటార్ సైకిల్ నెం. ౧+ 07 ౹ా 2796పై చేవెళ్ల నుండి షాబాద్ వైపు వెళ్తుండగా, పామెన గేట్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతి చెందాడు.. భార్య కుమ్మరి జ్యోతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని వాహనం ఘటన అనంతరం అక్కడి నుండి పరారైనట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఫిర్యాదు ఆధారంగా చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో గుర్తు తెలియని వాహనం డ్రైవర్‌పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన వాహనం డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు ఇతర సాక్ష్యాలను పరిశీలిస్తూ దర్యాప్తును కొనసాగిస్తున్నారు...

## తెలంగాణ ఉద్యమకారుల అఖిలపక్ష పార్టీల సమావేశం



**అల్వాల్, ఆగస్ట్ 3 (నినాదం):**
అల్వాల్ సర్కిల్లో నీ ప్రొఫెసర్ జయశంకర్ అమర వీరుల దీక్షా శిబిరంలో జయశం కర్ జయంతి సన్నాహక సమావే శము నిర్వహించబడినది ఈ సమావేశంలో అఖిల పక్ష పార్టీల తో సమావేశమై కార్యాచరణ ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిఎల్ యాదగిరి , బిజెపి కృష్ణారెడ్డి , బి.ఆర్ ఎస్ పార్టీ ఢిల్లీ పరమేష్, మంద శోభన్ బాబు, సంతోష్, సుధీర్, జేఏసీ సురేందర్ రెడ్డి, దయాకర్, బాలన్న, ముత్యాలు, కృష్ణ, నరసింహ, రవి, సురేష్, ఆంజనేయులు, సాయిరెడ్డి, మల్లేష్, అనిల్ రాజు, పరమేశ్వర రావు, సంగమేశ్వర్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## రేగా కాంతారావును వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

**ములకలపల్లి మహిళ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గుర్రం జయసుధ**



**ములకలపల్లి, ఆగస్టు 02 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు పై హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో లైంగిక వేధింపుల కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈనెల 26వ తేదీన ఎఫ్ఐఆర్ నెం. 589/2026 ద్వారా బీఎన్ఎస్ చట్టంలోని 69, 351(2) సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇట్టి విషయంపై బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంకా ఈ విషయంపై స్పందించకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తున్నాయని, మహిళల గౌరవం, భద్రతకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి ద్వంద్వ వైఖరి ఉండకూడదని ములకలపల్లి మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గుర్రం జయసుధ పేర్కొన్నారు. గతంలో మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య పై ఇలాంటి ఆరోపణలు వచ్చిన వెంటనే పదవి నుండి తొలగించిన విషయాన్ని గుర్తు చేస్తూ, అదే ప్రమాణాలను రేగా కాంతారావు విషయంలో కూడా సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవం, భద్రత విషయంలో రాజీ ఉండకూడదని పేర్కొంటూ, ఆరోపణలపై చట్టపరమైన ప్రక్రియకు గౌరవం ఇస్తూ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని ఆమె కోరారు.ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోకపోతే మండల వ్యాప్తంగా మహిళలందరం కలిసి రోడ్డుపై బైఠాయించి, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ములకలపల్లి మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురా లు గుర్రం జయసుధ హెచ్చరించారు.

## నిరుద్యోగి వేణుకుమార్ ఆత్మహత్య పైభట్టి స్పందించాలి

–అనంతు ఉపేందర్ గౌడ్

–మాజీ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు



**పాలేరు, ఆగస్టు 03( నినాదం):**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హామీల వల్ల ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.ఈ ఆత్మహత్య కు రాష్ట్ర ప్రభుత్వం మే బాధ్యత వహించాలని బీజేవైఎం ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్ అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేణుకుమార్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం అన్నారు.ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేణుకుమార్ ఆత్మహత్య చేసుకోవడం విషయం అత్యంత బాధాకరం. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం గా ఉండాలని తెలియజేస్తూ,ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. వేణుకుమార్ ఆత్మహత్య పరిస్థితులపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి,వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి. ఒకవేళ నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగాలపై నిరాశ లేదా ఇతర కారణాలు ఈ ఘటనకు దారితీసి ఉంటే,అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముఖ్యంగా ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ విడుదల వంటి అంశాలపై ఆలస్యం లేకుండా నిర్ణయాలు తీసుకుని, నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలి.

యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి,ఉపాధి అవకాశాలు పెంచే చర్యలు చేపట్టాలని కోరారు.

## ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండోలో సంస్కృతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**చేవెళ్ల, ఆగస్టు 02( నినాదం):-**
వికారాబాద్‌లో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్-డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో చేవెళ్ళ మండల పరిధిలోని సంస్కృతి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు. మొత్తం ఆరు పతకాలు సాధించారు. ఇందులో నాలుగు బంగారు, ఒక రజత, ఒక కాంస్య పతకం ఉన్నాయి. ఆరో తరగతి విద్యార్థులు రిత్విక్ రెడ్డి, సాత్విక్ రెడ్డి, కుశాల్, ఐదో తరగతి విద్యార్థిని వేదశ్రీ బంగారు పతకాలు సాధించగా, ఐదో తరగతి విద్యార్థి మణికృష్ణ అర్జున్ రజత పతకం, నాలుగో తరగతి విద్యార్థి మేదాన్ష్ కాంస్య పతకం గెలుచుకున్నారు.ఈ సందర్భంగా విజేతలను పాఠశాల డైరెక్టర్ శశి పాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రెహానా ఉపాధ్యాయులు అభినందించారు. ఇదే ఉత్సాహంతో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

## వివిధ శాఖల సమన్వయంతో 'ఆపరేషన్ ముస్కాన్-7' విజయవంతం

- **45 మంది బాలలను గుర్తించి రక్షించిన జిల్లా యంత్రాంగం**
- **బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై 23 కేసులు నమోదు**
- **బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : ఎస్పీ రాజేష్ చంద్ర**





**కామారెడ్డి రూరల్, ఆగస్టు 02 ( నినాదం ) :**
బాలల హక్కుల పరిరక్షణ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,తప్పిపోయిన మరియు ప్రమాద కర పరిస్థితుల్లో ఉన్న బాలలను గుర్తించి రక్షించడం, వారికి సురక్షితమైన బాల్యాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "ఆపరేషన్ ముస్కాన్--7" కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లాలో 2026 జూలై 1 నుండి జూలై 31 వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్మిక శాఖ,మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి.డబ్ల్యూ.సి),జిల్లా బాలల పరిరక్షణ విభాగం,విద్యాశాఖ,వైద్య ఆరోగ్య శాఖ తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్--7లో భాగంగా కామారెడ్డి, ఎల్లారెడ్డి,బాన్సువాడ డివిజన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మొత్తం 45 మంది బాలబాలికలను గుర్తించి రక్షించారు.వీరిలో 41 మందిబా లురు, 4 మంది బాలికలు ఉన్నారు.

**సబ్ డివిజన్ వారీగా గుర్తించిన బాలల వివరాలు...**

కామారెడ్డి సబ్ డివిజన్: 13 మంది (12 మంది బాలురు,1 బాలిక).ఎల్లారెడ్డి సబ్ డివిజన్: 10 మంది బాలురు.బాన్సువాడ సబ్ డివిజన్: 22 మంది (19 మంది బాలురు,3 మంది బాలికలు).

**మొత్తం రక్షించిన బాలలు : 45 మంది**

బాలలను చట్టవిరుద్ధంగా పనిలో పెట్టుకున్న యజమానులపై మొత్తం 23 కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టిన ట్లు ఎస్పీ తెలిపారు.

**డివిజన్ వారీగా నమోదు చేసిన కేసులు..**

కామారెడ్డి డివిజన్ -- 11 కేసులు.ఎల్లారెడ్డి డివిజన్ -- 4 కేసులు.బాన్సువాడ డివిజన్ -- 8 కేసులు.మొత్తం కేసులు : 23.

రక్షించిన బాలలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి.డబ్ల్యూ.సి) మార్గదర్శకాల మేరకు వారి తల్లిదండ్రులకు అప్పగించడం,అవసరమైన వారికి సంరక్షణ,పునరావాసం కల్పించడం, విద్యాభ్యాసం కొనసాగించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.అలాగే తప్పిపోయిన పిల్లల వివరాలను "ట్రాక్ చైల్డ్" పోర్టల్‌లో నమోదు చేసి వారి ఆచూకీ కోసం నిరంతరం చర్యలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను కార్మికులుగా పనిలో పెట్టుకోవడం, వెట్టిచాకిరి చేయించడం,భిక్షాటనకు వినియోగించడం,హోటళ్లు,మెకానిక్ షాపులు, పరిశ్రమలు,ఇటుక బట్టీలు,కిరాణా దుకాణాలు, పౌల్ట్రీ ఫారాలు,వ్యవసాయ క్షేత్రాలు పనులు చేయించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆపరేషన్ ముస్కాన్--7 విజయవంతానికి పోలీసు శాఖతో పాటు కార్మిక శాఖ,మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి.డబ్ల్యూ.సి),జిల్లా బాలల పరిరక్షణ విభాగం,విద్యాశాఖ,వైద్య ఆరోగ్య శాఖ,రెవెన్యూ శాఖ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ తెలిపారు.బాలల రక్షణ ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు,తప్పిపోయిన పిల్లలు లేదా బాలలపై వేధింపులు,దోపిడీ జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్--1098 లేదా డయల్--100కు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## వైభవంగా బోనాల పండుగ వేడుకలు
### పోతరాజులు,డప్పుల మోతతో మార్మోగిన శ్రీనగర్



**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 02 ( నినాదం):** మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో ఆదివారం ఆషాడ మాస అమ్మవారి బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయాన్నే శివసత్తులు, పోతురాజుల వేషధారణతో, డప్పుల వాయిద్యాల సందడితో ఊరేగింపు ప్రారంభమైంది. సంఘ సభ్యులు, మహిళలు, అత్తలు, ఆడపడుచులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. కాలనీ నుండి మారమ్మ ఆలయం వరకు బోనాల నెత్తుకొని సాగిన ఊరేగింపులో భక్తులు నృత్యాలు చేస్తూ ఆలయనికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. పసుపు కుంకుమలతో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ మార్కండేయ పద్మశాలి సంఘ కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ విజయానికి కష్టపడ్డ వారికే కాంగ్రెస్ ఘన గౌరవం..!!
### –కమాన్‌పూర్‌లో క్లస్టర్ ఇన్‌చార్జీలు, బీఎల్‌ఏలకు సన్మానం



**కమాన్పూర్ ఆగస్టు 02 (నినాదం):** కమాన్‌పూర్ మండలంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన క్లస్టర్ ఇన్‌చార్జీలు, బీఎల్‌ఏలను ఆదివారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు సూచనల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషే వెన్నెముక అని పేర్కొన్నారు. ఎస్.ఎస్. అన్వర్ మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సేవలకు తగిన గుర్తింపు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో స్నేహితుల దినోత్సవం



**ఆమనగల్లు, ఆగస్టు 2(నినాదం ):** స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం అమనగల్లు ఘనంగా సంబరాలు జరిపారు. అమనగల్లు పట్టణంలో కెఎన్ ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు బాబా ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టుకొని స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్నేహితులను మరవకుండా కలిసిమెలిసి ఉండాలని, స్నేహానికి కులం, మతం, హోదా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ ఫరిద్, శ్రీను, కొండల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అమ్మవారికి బోనమెత్తిన వైరా



**వైరా ఆగస్టు 2 (నినాదం ):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో, డప్పు చప్పుళ్ల తో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా అమ్మవారికి ఆదివారం నాడు బోనమెత్తారు. ద్వారకా నగర్ లో శ్రీ కృష్ణ పాల పోచమ్మ తల్లి దేవాలయంలో భక్తులు బోణాల జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ అమ్మవారికి బోనమెత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వైరా పట్టణం లో మహిళలు బోణాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఆషాడమాసంలో పోచమ్మతల్లికి బోణాలు సమర్పించడం శుభప్రధమని అన్నారు. వైరా నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అమ్మవారి ఆశీస్సులు అందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు,కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ , ఏఎంసీ చైర్మన్ బోళ్ల గంగారావు, పమ్మి అశోక్, మోర్ శ్రీకాంత్, దొడ్డా పుల్లయ్య, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి సీతారాములు,ఉండ్రు శ్యాంబాబు, కర్నాటి హనుమంతరావు,,వీరయ్య,సత్యనారాయణ,వీరబాబు, ద్వారకా నగర్ యూత్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌ను బోనాలకు ఆహ్వానించిన కమిటీ



**నాచారం, ఆగస్టు 2 ( నినాదం ) :** నాచారం సర్కిల్ హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షుడు బొల్లం చంద్రమౌళి ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ సహకారంతో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని కలసి వచ్చే ఆదివారం జరగనున్న బోనాల పండుగ జాతరకు ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. ఆలయానికి భక్తుల సౌకర్యార్థం ముందు ఉన్న కాళీ స్థలంలో భక్తులు వర్షానికి ఎండకు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీకి తెలియజేయడంతో సానుకూలంగా స్పందించి అక్కడ షెడ్డు వేయించాలని కోరడంతో ఎంపీ నిధులనుండి సహకరించి షెడ్డు వేసేలా చూస్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొల్లం చంద్రమౌళి, ఉపాధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి,కోశాధికారి బాలయ్య,కమిటీ సభ్యులు దత్తాద్రి, శ్రీశైలం, అశోక్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి, మరొకరికి గాయాలు



**చేవెళ్ల ఆగస్టు 02 (నినాదం):-** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మండల పరిధిలోని న్యాలట గ్రామ నివాసి, పుప్పాల చరణ్ తండ్రి పుప్పాల నాగేష్, వయస్సు 19 సంవత్సరాలు, వృత్తి విద్యార్థి బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.. ఆదివారం తేదీ02.08.2026న సాయంత్రం సుమారు 4:00 గంటల సమయంలో చేవెళ్ల వైపు వెళ్తున్న ఒక మోటార్ సైకిల్ టీజీ 07 ఏకె 0140 గల ద్విచక్ర వాహనంపై, స్నేహితుడు ఎడ్ల సాత్విక్ (19 ఏళు ,, తండ్రి శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల నివాసి,విద్యార్థి)తో కలిసి మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తుండగా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ అదుపుతప్పి డివైడర్ మధ్యలో ఉన్న చెట్టుకు ఢీకొన్నారు. ఈ ఘటనలో పుప్పాల చరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన పుప్పాల చరణ్ అక్కడికక్కడే మృతి చెందారు. వాహనంపై వెనుక కూర్చున్న వ్యక్తికి గాయాలయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారని తెలిపారు.

## పట్నం రుక్కమ్మకు నివాళులర్పించిన కేటీఆర్



**చేవెళ్ల ఆగస్టు 02 (నినాదం):-** మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పట్నం కుటుంబాన్ని పరామర్శించారు. మొయినాబాద్ మండలం జేపీఎల్ కన్వెన్షన్ లో జరిగిన దశదిన కర్మ లో ఆయన పట్నం మహేందర్ రెడ్డి ,పట్నం నరేందర్ రెడ్డి, పట్నం అవినాష్ రెడ్డి లతో కలిసి రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేష్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, శంకర్ రాథోడ్, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లు తీగల అనిత రెడ్డి, టెక్నికల్ విభాగం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బస్వాపూర్ బోనాలు, బొడ్రాయి ప్రతిష్ఠలో ఇలియాస్





**బిక్నూర్, ఆగస్టు 2 (నినాదం):** బిక్నూర్ మండలం బస్వాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ మహంకాళి మాత బోనాల ఉత్సవాలు, బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, కామారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ ఐరేని సందీప్, భిక్నూర్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజబాబు గౌడ్, భిక్నూర్ సర్పంచ్ రేఖ సుదర్శన్, బస్వాపూర్ సర్పంచ్ పద్మ స్వామి, కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ గౌడ్,ఐరేని నర్సయ్య, అనంతరెడ్డి, శ్రీనివాస్, పాత రాజు, నౌసిలాల్ నాయక్, గంప ప్రసాద్, ప్రదీప్, సిద్ధారములు ,స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో ఘనంగా స్నేహితుల దినోత్సవం




**ఆమనగల్లు, ఆగస్టు 02(నినాదం):** కడ్తాల్ పట్టణంలో ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్నేహితులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చదువుకున్న రోజుల జ్ఞాపకాలను నెమరేసుకుంటూ, ఆపదలో ఉన్నవారికి స్నేహితులు ఎప్పుడూ అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండోలో సంస్కృతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**చేవెళ్ల, ఆగస్టు 02( నినాదం):-** వికారాబాద్‌లో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్-డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో సంస్కృతి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు. మొత్తం ఆరు పతకాలు సాధించారు. ఇందులో నాలుగు బంగారు, ఒక రజత, ఒక కాంస్య పతకం ఉన్నాయి. ఆరో తరగతి విద్యార్థులు రిత్విక్ రెడ్డి, సాత్విక్ రెడ్డి, కుశాల్, ఐదో తరగతి విద్యార్థిని వేదశ్రీ బంగారు పతకాలు సాధించగా, ఐదో తరగతి విద్యార్థి మణికృష్ణ అర్జున్ రజత పతకం, నాలుగో తరగతి విద్యార్థి మేదాన్ష్ కాంస్య పతకం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను పాఠశాల డైరెక్టర్ శశి పాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రెహానా ఉపాధ్యాయులు అభినందించారు. ఇదే ఉత్సాహంతో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

## తొర్రూరులో ఘనంగా స్నేహితుల దినోత్సవం
### –మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్




**తొర్రూరు, నినాదం న్యూస్:** స్నేహబంధం వెలకట్టలేనిదని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో కల్లూరి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు ఎంతో ఉత్సాహంగా ఒకరికొకరు ఫ్రెండ్షిప్ రాఖీలను కట్టుకుని తమ స్నేహబంధాన్ని ఆత్మీయంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని బంధాల లోకెల్లా స్నేహ బంధం గొప్పదని, స్నేహితుల త్యాగనిరతి వెలకట్టలేనిదని తెలిపారు. మనిషి జీవితంలో రక్త సంబంధం కంటే స్నేహబంధం గొప్పదని తెలిపారు. కుల, మత, వర్గ భేదాలు లేని ఏకైక స్వచ్ఛమైన బంధం స్నేహమేనని పేర్కొన్నారు. నిజమైన స్నేహితుడు ఆపదలో వెన్నంటి ఉంటాడని, స్నేహితుల ఆనందం కోసం, వారి అభ్యున్నతి కోసం చేసే త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కాంగ్రెస్‌పట్టణ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,తూర్పాటి రవి, జర్నలిస్టులుదూలం శ్రీనివాస్, వజనపల్లి అనిల్ కుమార్, వెంకటరమణ,యాదగిరి నాయక్,సాంబశివ, అమీర్, స్నేహితులు శ్రీరామ్ రాజమౌళి, దామెర సురేష్, కుర్రశ్రీనివాస్, దేవరకొండ కృష్ణ ప్రసాద్, రాగి శ్రీనివాస్, గజ్జలవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణకు దేశవ్యాప్త పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు
### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్




**మంచిర్యాల, ఆగస్టు 2 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాల కోడ్‌లు కార్మిక వర్గ హక్కులకు తీవ్ర ప్రమాదకరమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ అన్నారు. మంచిర్యాలలో జరిగిన ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభను విజయవంతం చేసిన కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో కోట్లాది మంది కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చిందని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ఈ కోడ్‌లను అమలు చేయబోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు హామీ ఇచ్చిన వేతనాలను వెంటనే అమలు చేయడంతో పాటు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని కోరారు. ఆగస్టు 6, 7, 8 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు, డిసెంబరులో బెంగళూరులో జరిగే జాతీయ మహాసభల్లో కార్మికుల సమస్యలపై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, కలవేన శంకర్, రామడుగు లక్ష్మణ్, ఎం. వెంకటస్వామి, మేకల దాసు, అక్బర్ అలీ, కలిందర్ అలీ ఖాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.